APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ మంగళవారం 30, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :35 పేజీలు : 04 వెల: 2-00/-

## ప్రాజెక్ట్ బ్రహ్మాంక్‌కు 16వ ఆవిర్భావ దినోత్సవం

- సరిహద్దు రహదారుల అభివృద్ధిలో కీలక పాత్ర
- అరుణాచల్‌లో ఘనంగా నిర్వహించిన వేడుకలు
- వ్యూహాత్మక మౌలిక వసతుల కల్పనలో విశేష సేవలు

ఇటానగర్, జూన్ 29 : సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌ఓ)కు చెందిన ప్రాజెక్ట్ బ్రహ్మాంక్ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని అరుణాచల్ ప్రదేశ్‌లోని రాణాఘాట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పదిహేనేళ్లుగా వ్యూహాత్మక





## రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- విశాఖలో భద్రత, వసతి ఏర్పాట్ల పరిశీలన
- అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అనిత
- పర్యటన విజయవంతం చేయాలని ఆదేశాలు

విశాఖపట్నం, జూన్ 29 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం విశాఖపట్నంలో పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం భద్రత, వసతి ఏర్పాట్లను పరిశీలించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

## అధికారులతో సీఎం విజయ్ సమావేశం



2వ పేజీలో

- పరిపాలన, శాంతిభద్రతలపై సమీక్ష
- సమర్థవంతమైన పాలనపై అధికారులకు దిశానిర్దేశం
- సచివాలయంలో జిల్లా స్థాయి అధికారుల సదస్సు

చెన్నై, జూన్ 29 : తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ ఆదివారం చెన్నై సచివాలయంలోని నామక్కల్ కవిగ్నర్ మాళిగైలో నిర్వహించిన జిల్లా కలెక్టర్లు,

## వైద్య పరీక్షల కోసం ముంబైకి పవన్ కళ్యాణ్



- కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు
- భుజం గాయానికి చికిత్స కోసం పర్యటన
- వెంట సతీమణి అన్నా కొణిదెల

ముంబై, జూన్ 29: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం వైద్య పరీక్షల నిమిత్తం ముంబై చేరుకున్నారు. గత కొంతకాలంగా భుజాలకు సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాల కండరాలు చిట్లిన సమస్యతో బాధపడుతున్న ఆయన, చికిత్స కోసం ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచనల మేరకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సమాచారం. భుజాల గాయానికి సంబంధించిన పరిస్థితిని అంచనా వేసిన అనంతరం తదుపరి చికిత్సపై వైద్య బృందం నిర్ణయం తీసుకోనుంది. అవసరమైతే ప్రత్యేక వైద్య విధానాన్ని కూడా అనుసరించే అవకాశం ఉందని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ గత కొంతకాలంగా అధికారిక కార్యక్రమాలతో పాటు ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూనే భుజం నొప్పితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

## అసైన్మెంట్ భూముల్లో ప్లాట్లు కొనొద్దు: జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి, జూన్ 29 (ప్రతినిధి): ముదిగుబ్బ మండల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అసైన్మెంట్ భూములను అక్రమంగా ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. అసైన్మెంట్ భూములను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించడానికి లేదా బదలాయించడానికి ఎలాంటి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి భూములను ప్లాట్లుగా విక్రయించినప్పటికీ వాటికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగవని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి అక్రమ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసైన్మెంట్ భూముల్లో ఏర్పాటు చేసిన ప్లాట్లను కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు. భూమిని కొనుగోలు చేసే ముందు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి, భూమి స్వభావం, యాజమాన్య వివరాలు, రికార్డులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అసైన్మెంట్ భూములను అక్రమంగా విక్రయించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై రెవెన్యూ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని తెలిపారు.



## ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు




- సేవల సరళీకరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి
- మూడు నెలల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి గడువు

అమరావతి, జూన్ 29 : ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమరావతి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన,, ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి అన్ని ప్రక్రియలను సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు.

2వ పేజీలో



## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- టీడీపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మంత్రి నారాయణ
- సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపు
- అర్హులందరికీ ఇళ్లే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

కాకినాడ, జూన్ 29 : కాకినాడ జిల్లా జగ్గంపేటలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర పురపాలక,

## రాత్రికి రాత్రే ఇద్దరు బాలికల ఆచూకీ

- ఎస్పీ జగదీష్ చొరవతో వేగంగా గాలింపు
- రంగంలోకి దిగిన 20 ప్రత్యేక బృందాలు
- బాలికలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

అనంతపురం, జూన్ 29 : జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి. జగదీష్ ఆధ్వర్యంలో చేపట్టిన వేగవంతమైన గాలింపు



## ఎమ్మెల్యే నానాజీపై పోలీసులకు ఫిర్యాదు

- గుంతకల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఫిర్యాదు
- జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణ
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

2 లో

గుంతకల్, జూన్ 29 : కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అలియాస్ నానాజీపై గుంతకల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గుంతకల్-1 పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ నెల 21న నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నానాజీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై వ్యక్తిగతంగా దూషణలకు దిగారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు.




## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో అచ్చెన్నాయుడు
- వ్యవసాయానికి పునర్వైభవమే లక్ష్యమన్న మంత్రి
- రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని హామీ



2వ పేజీలో

# ఎమ్మెల్యే నానాజీపై పోలీసులకు ఫిర్యాదు

(మొదటి పేజీ తర్వాత)

ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయ ప్రత్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని వైఎస్సార్సీపీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, రాజకీయ సంస్కృతిని దెబ్బతీస్తాయని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై చట్టపరంగా దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్–1 పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మనోహర్‌కు సమర్పించిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిబంధనల మేరకు పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపినట్లు సమాచారం. ఫిర్యాదు కార్యక్రమంలో గుంతకల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు పరస్పర గౌరవాన్ని పాటించాలని వారు కోరారు. ఈ వ్యవహారంపై పోలీసులు ఫిర్యాదును నమోదు చేసి పరిశీలిస్తున్నట్లు సమాచారం. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

# రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తర్వాత)

పల్లా శ్రీనివాస్‌తో కలిసి నోవోటెల్ హోటల్‌ను సందర్శించి అధికారులు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా వ్యవస్థతో పాటు వసతి, రాకపోకలు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి విభాగం పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పర్యటనలో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రాంతాలు, సమావేశ వేదికలు, ప్రయాణ మార్గాల్లో చేపట్టిన ఏర్పాట్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి పర్యటన విశాఖపట్నానికి గౌరవకరమైన సందర్భంగా మంత్రి అభివర్ణించారు. దేశ ప్రథమ పౌరురాలి పర్యటన విజయవంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు..

# రాత్రికి రాత్రే ఇద్దరు బాలికల ఆచూకీ

(మొదటి పేజీ తర్వాత)

చర్యలతో తప్పిపోయిన ఇద్దరు బాలికలను పోలీసులు రాత్రికిరాత్రే గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించడంతో బాలికలు క్షేమంగా లభించారు. బాలికలు కనిపించడం లేదన్న సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో పాటు క్షేత్రసా్థయిలోనూ ముమ్మరంగా శోధన నిర్వహించారు. పోలీసు బృందాలు రాత్రంతా నిరంతరాయంగా గాలింపు కొనసాగించి బాలికల ఆచూకీ గుర్తించాయి. అనంతరం వారిని సురక్షితంగా అదుపులోకి తీసుకుని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఎలాంటి హాని జరగలేదని నిర్ధారించిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాలికలను గుర్తించిన అనంతరం అన్ని నిబంధనలు పాటిస్తూ వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పిల్లలు కనిపించకుండా పోయిన ఘటనలపై అత్యంత ప్రాధాన్యంతో స్పందించాలని జిల్లా పోలీసు శాఖ ఇప్పటికే ప్రత్యేక మార్గదర్శకాలను అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ చిన్నారుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పిల్లలు కనిపించకుండా పోయినట్లు సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రవ–ుత్తమై వేగంగా చర్యలు చేపడతారని చెప్పారు. ప్రజలు కూడా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రత్యేక బృందాల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించారు. సమయస్ఫూర్తితో పనిచేసిన అధికారులు, సిబ్బంది కృషి వల్లే బాలికలను త్వరగా గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించడం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# సీఎం, ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

తిరుపతి, జూన్ 28 : జూలై 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. పర్యటన మార్గాలు, సభా ప్రాంగణాలు, ముఖ్య కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని, ట్రాఫిక్ మళ్లింపులపై ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.




# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

(మొదటి పేజీ తర్వాత)

పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు చేపట్టాల్సిన చర్యలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి వచ్చే రెండేళ్లలో శాశ్వత గృహం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నారాయణ వెల్లడించారు. గృహ నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలని, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడం, ప్రభుత్వ పథకాల అమలును ప్రజలకు చేరవేయడం, రానున్న కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీతర్వాత)

గుంటూరు, జూన్ 29 : రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పునరుద్ధరించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరులోని లాంఫాం ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా ఎద్దులతో అరక దున్ని ఖరీఫ్ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత రెండేళ్లలో వ్యవసాయ రంగానికి మళ్లీ ఊపిరి పోసే చర్యలు చేపట్టామని చెప్పారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి విమర్శించారు. విత్తన కంపెనీలకు బకాయిలు పేరుకుపోవడంతో సరఫరా వ్యవస్థ దెబ్బతిందని, ప్రస్తుతం ఆ బకాయిలను దశలవారీగా చెల్లిస్తూ రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉద్యాన, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని మంత్రి సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. శాస్త్రవేత్తల సూచనలను పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. పొగాకు, మామిడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అచ్చెన్నాయుడు వివరించారు. 2026--27 పంట సంవత్సరానికి వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని నిర్ణయించామని, పొగాకు ధర కిలోకు రూ.200 కంటే తక్కువకు కొనరాదని వ్యాపారులకు సూచించామని తెలిపారు.

# ప్రాజెక్ట్ బ్రహ్మాంక్‌కు 16వ ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తర్వాత)

రహదారుల నిర్మాణం, నిర్వహణలో అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రాజెక్ట్ విజయాలను గుర్తుచేసుకున్నారు. ప్రాజెక్ట్ బ్రహ్మాంక్ అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్, ఈస్ట్ సియాంగ్, వెస్ట్ సియాంగ్, అప్పర్ సియాంగ్, షి–యోమి జిల్లాలతో పాటు అసోంలోని ధేమాజీ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తోంది. దుర్భేద్యమైన పర్వత ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు నిర్మించడం ద్వారా సైనిక రవాణాతో పాటు స్థానిక ప్రజల రాకపోకలకు కూడా ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగపడుతోంది. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో బీఆర్‌ఓ సేవలు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలుతో మారుమూల ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం ఏర్పడటమే కాకుండా విద్య, వైద్యం, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభించిందని అధికారులు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు చేపట్టడంలో కూడా ఈ రహదారులు కీలకంగా మారాయని వివరించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతి, సిబ్బంది సేవలను కొనియాడుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని వ్యూహాత్మక మౌలిక వసతుల నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని అధికారులు తెలిపారు. దేశ సరిహద్దు ప్రాంతాల్లో అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు అభివృద్ధికి ఊతమివ్వడంలో ప్రాజెక్ట్ బ్రహ్మాంక్ కీలక పాత్ర కొనసాగిస్తుందని బీఆర్‌ఓ అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రత, ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యాలతో ఈ ప్రాజెక్ట్ సేవలు మరింత విస్తరించనున్నట్లు తెలిపారు..

# అధికారులతో సీఎం విజయ్ సమావేశం

(మొదటి పేజీ తర్వాత)

పోలీసు శాఖ ఉన్నతాధికారుల సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, శాంతిభద్రతలను పటిష్ఠంగా అమలు చేయడం వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు పురోగతి, జిల్లా స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాల వారీగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు పాల్గొన్నారు. .

## ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవల్లు

(మొదటి పేజీ తర్వాత)

ప్రజలతో నేరుగా సంబంధం ఉండే శాఖల్లో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. సమీక్షలో భాగంగా ప్రస్తుతం 11 కీలక ప్రభుత్వ సేవల్లో అనవసర ప్రక్రియలను తగ్గించి సేవలను సరళీకరిస్తున్నట్లు అధికారులు వివరించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేలా ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు 'మనమిత్ర' వాట్సాప్ సేవలను విస్తరించాలని, వాయిస్ మెసేజ్‌ల రూపంలో వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని కాకుండా క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు సెక్రటరీలు నెలకు మూడు రోజులు, శాఖాధిపతులు ఆరు రోజులు, జిల్లా కలెక్టర్లు ఎనిమిది రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారంపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు మూడు వేల ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉన్నట్లు గుర్తించామని అధికారులు వివరించగా, రాబోయే మూడు నెలల్లో టెలికాం సంస్థలతో సమన్వయం చేసుకుని సమస్యను పూర్తిగా పరిష్కరించాలని చంద్రబాబు స్పష్టమైన గడువు విధించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన డిజిటల్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న 'నవచేతన' కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 33,949 మంది చిన్నారులకు శారీరక, మానసిక ఎదుగుదలపై స్క్రీనింగ్ నిర్వహించినట్లు అధికారులు వివరించారు.

# వైద్య పరీక్షల కోసం ముంబైకి పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తర్వాత)

ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ వెంట ఆయన సతీమణి అన్నా కొణిదెల ఉన్నారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తయ్యాక వైద్యుల సూచనల మేరకు చికిత్స కొనసాగనుంది. పరీక్షల అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ త్వరగా ప్రజాసేవలోకి తిరిగి రావాలని కోరుతున్నారు. వైద్య పరీక్షలు పూర్తైన తర్వాత పవన్ కళ్యాణ్ తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు వైద్యుల నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జయకృష్ణకు అన్ని విధాలుగా అండగా ఉంటాం..



అనంతపురం, జూన్ 29 అనంత సూర్య : ఈడిగ జయకృష్ణకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో నివసిస్తున్న ఈడిగ జయకృష్ణ అనారోగ్య పరిస్థితులు తెలుసుకొని అనంతపురం జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులు ఎస్.సురేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, శ్రీ రేణుక యల్లమ్మ ఈడిగ భవన్ కమిటీ సభ్యులు కలిసి ఆర్థికసాయం అందజేశారు. సోమవారం కట్టకిందపల్లెలోని ఆయన నివాసానికి వెళ్లి 10 వేల విలువ గల నిత్యవసర సరుకులు, రూ.85 వేల రూపాయల నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. సురేంద్ర కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా జయకృష్ణ కుటుంబానికి తోడ్పాటు అందిస్తామని, అలాగే వారి పిల్లల ఉన్నత చదువులు కోసం సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈడిగ జయ కృష్ణకు ఆర్థికంగా సాయం చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కుల సంఘం నాయకులు పాలచర్ల ఆదినారాయణ, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, రఘురామయ్య, రామ్మోహన్ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మీనారాయణ, స్వరూప్ బాబు, వెంకటేష్, మల్లికార్జున, చంద్ర, రమేష్, రమణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాజ్ వే నిర్మాణాన్ని వేగవంతం చేయండి.. ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, జూన్ 29 అనంత సూర్య : రాప్తాడు నుంచి జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వచ్చే మార్గంలో లో-లెవెల్ కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాప్తాడు నియోజకవర్గ కేంద్రం నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వెళ్లే మార్గంలో 4కోట్ల అంచనాలతో పండమేరు వాగుపై ఈ కాజ్ వే నిర్మాణాన్ని చేపట్టారు. ఏప్రిల్ 7న ఎమ్మెల్యే సునీత ఈ పనులను ప్రారంభించగా ఇటీవల కురిసిన వర్షాలతో కొంత ఆలస్యంగా పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత సోమవారం రోజు స్వయంగా ఈ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీయూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవారని ఈ సందర్భంగా సునీత అన్నారు. అందుకే రూ.4కోట్ల వ్యయంతో ఈ పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి రూ.2కోట్లు మంజూరయ్యాయన్నారు. మరో 2కోట్ల నిధులు రావాల్సి ఉందని.. త్వరలోనే అవి మంజూరు చేయిస్తామన్నారు. ప్రజా సౌకర్యార్థం వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి మెరుగైన రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామని ఆమె తెలిపారు.

### సందడిగా ఏరువాక పౌర్ణమి

# అరక పట్టి విత్తనం వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఏరువాక పౌర్ణమిని నేటి తరానికి తెలియజెప్పింది సీఎం చంద్రబాబే
- ప్రతి రైతు పంట వేయాలి.. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్న సునీత
- వ్యవసాయాధికారులు రైతులకు తగిన సలహాలు ఇవ్వాలని సూచన



అనంతపురం, జూన్ 29 అనంత సూర్య : అన్నదాతలకు ప్రత్యేక పండుగ ఏరువాక పౌర్ణమి.. రాప్తాడు నియోజకవర్గంలో సందడిగా సాగింది. ఆత్మకూరు మండలం వడ్డుపల్లి సమీపంలో జరిగిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులతో కలిసి ఆమె పొలాల్లో పర్యటించారు. రైతు పోతన్న పొలంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి "ఏరువాక పౌర్ణమి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా అరక పట్టి.. కంది విత్తనాలు వేశారు. రైతులతో కలిసి సందడిగా విత్తనం సాగులో పాల్గొన్నారు. అనంతరం రైతులతో సమావేశమై పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు సంబంధించి అతి ముఖ్యమైన పండుగ అన్నారు. గతంలో జేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజున రైతులంతా తమ పశువులకు పూజలు చేసి.. విత్తనం వేయడం ప్రారంభిస్తారన్నారు. గతంలో తాను ఎన్నో సార్లు ఇలాంటివి చేశానని గుర్తు చేసుకున్నారు. అయితే నేటి కాలంలో ట్రాక్టర్లతో సాగు రావడంతో అలాంటి సాంప్రదాయాన్ని చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సాంప్రదాయాన్ని గుర్తు చేసేలా ఏరువాక పౌర్ణమిని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆయన ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తుంటారని.. దాని ద్వారానే నేటి తరం వారికి ఇవి గుర్తు చేసినట్టు అవుతుందన్నారు. రైతులంతా కచ్చితంగా తమ పొలంలో ఏదో ఒక పంట వేయాలన్నారు. వేరుసెనగ, కందితో పాటు నవ ధాన్యాల సాగు కూడా చేయాలన్నారు. ఇప్పటికే రైతులకు అవసరమైన విత్తనాన్ని ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందన్నారు. తాను కూడా కంది కొనుగోలు చేశానని.. వర్షం రాగానే మా పొలంలో కూడా విత్తనం వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విత్తనంతో పాటు ఎరువులు కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇవన్నీ రైతులకు సక్రమంగా అందజేయడంతో పాటు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఈసారి ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని.. రైతులు కూడా నీరు ఉన్న చోట వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# 15వ డివిజన్ లో ప్రజా సమస్యలు పరిష్కరించండి

## – మున్సిపల్ కమిషనర్ ను కోరిన జనసేన నాయకుడు వి.జయకృష్ణ రాయల్



అనంతపురం, జూన్ 29 అనంత సూర్య : నగరంలోని 15 డివిజన్ లో కమలానగర్లో నెలకొన్నటువంటి ప్రజా సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ 15వ డివిజన్ ఇన్చార్జ్ వి. జై కృష్ణ రాయల్ మున్సిపల్ కమిషనర్ ను సోమవారం కలిసి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ కు వివరిస్తూ అనంతపురం నగరంలోని 15 వ డివిజన్, కమలానగర్ ప్రాంత ప్రజల తరఫున మా డివిజన్ లో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నామని కమిషనర్ కు తెలియజేశారు. కమలానగర్ లో అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలతో ప్రమాదకరంగా ఉన్నాయని, వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. చిన్నపాటి వర్షాలకే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు రోడ్లపైకి వస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచే అవసరమైన చోట కొత్త డ్రైనేజీ నిర్మించాలని కోరారు. అనేక వీధుల్లో స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని, కొత్త ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇంటింటికి చెత్త సేకరణ ప్రతిరోజు సక్రమంగా జరగడంలేదని, క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరిగేను చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దోమలు దుర్వాసన నివారణకు బాగింగ్, బ్లీచింగ్, పారిశుద్ధ కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు.

# బిఎల్ఓలు బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ విధులను నిర్వహించాలి : కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురము, జూన్ 29 అనంత సూర్య : బిఎల్ఓలు బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విధులను నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పక ఉంటాయని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ హెచ్చరించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడం వాటిని డిజిటలైజేడ్ చేయడం సక్రమంగా చేయాలని, ఇందులో బిఎల్ఓలు నిర్లక్ష్యం వహించరాదన్నారు. జిల్లాలో వారం రోజుల కిందట ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడంకు సంబంధించి ఓటర్లకు పంపిణీ చేసేందుకు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోకపోవడం, ఫోన్ ఎత్తకపోవడం, ఫారాలను తీసుకోవడానికి నిరాకరించడంతో కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని దురదకుంట పంచాయతీ సెక్రెటరీ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.116) భానుప్రకాష్, కురుబనహల్లి డిజిటల్ అసిస్టెంట్ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.106) రామాంజనేయులు, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గంలోని గుత్తి మండలం కొజ్జెపల్లి పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.210) ఎస్. సరస్వతిని ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓల నివేదికల మేరకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడం వాటిని డిజిటలైజేడ్ చేయడం సక్రమంగా చేయడంపై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ బిఎల్ఓలతో పురోగతిని సమీక్షించి రోజు వారీ లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




పుట్టపర్తి,జూన్ 29, (అనంత సూర్య ప్రతినిధి) :ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 271 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు పిర్యాదు చేసిన మాజీ మేయర్ మహమ్మద్ వసీం




అనంత క్రైమ్, జూన్ 29:( అనంత సూర్య ): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ(పంతం వెంకటేశ్వరరావు)పై చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ మహమ్మద్ వసీం డిమాండ్ చేశారు.ఇటీవల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూవైసీపీ లీగల్ సెల్ నాయకులతో కలసి మాజీ మేయర్ మహమ్మద్ వసీం నగరంలోని 4వ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మహమ్మద్ వసీం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి, సీనియర్ న్యాయవాది నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ శివారు గుంతకల్ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం



## ప్రభుత్వ ఉద్యోగి మృతి

గుంతకల్ క్రైమ్, జూన్ 29:( అనంత సూర్య ) : గుంతకల్ రహదారిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కారు, బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో అనంతపురం జిల్లా విద్యుత్ విజిలెన్స్ విభాగం లో పనిచేస్తున్న నరేంద్రనాథ్ మృతిచెందగా, అదే విభాగానికి చెందిన డిఈఈ రాధిక, సీనియర్ అసిస్టెంట్ శివ, టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మద్ నూర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో డిఈఈ రాధిక పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా ప్రస్తుతం ఉ ం వ క ొ ం డ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స





పొందుతున్నారు. ఇదే ఘటనలో బోలోరే డ్రైవర్ రాజు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్న 94 ఏళ్ల వృద్ధురాలు

బాపట్ల, జూన్ 29: ( అనంత సూర్య ): ఎంత గొప్ప దేశంలో ఉన్నా చివరికి పుట్టిన నేల గుర్తొస్తుందనే మాటను అక్షరాలా నిజం చేసింది ఓ



వృద్ధురాలు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 94 ఏళ్ల కొండ్రగుంట మహాలక్ష్మమ్మ తన భర్త మరణానంతరం 2000 ల సంవత్సరంలో అమెరికాలో అంకాలజిస్ట్ ( క్యాన్సర్ నిపుణులు )గా పనిచేస్తున్న కుమారుని వద్ద ఉండేందుకు వెళ్లారు. కుమారుడు అమెరికాలో నివసిస్తున్న నేపథ్యంలో అదే సంవత్సరంలో మహాలక్ష్మమ్మకు అమెరికా పౌరసత్వం లభించింది. దాదాపు 18 ఏళ్ల పాటు ఆమె అక్కడే జీవించారు. అయితే 2018లో కుమారుడు భారత్‌కు తిరిగి రావడంతో మహా లక్ష్మమ్మ స్వదేశానికి వచ్చేశారు. అయితే మహా లక్ష్మమ్మ తన చివరి శ్వాస వరకు భారత పౌరురాలిగానే బతకాలనుకుంటున్నానని నిర్ణయం తీసుకున్నారు. అనుకున్నదే తడువుగా ఆమె అమెరికా పౌరసత్వాన్ని పూర్తిగా వదులుకున్నారు. ఆక్రమంలోనే మరోసారి భారత పౌరసత్వం పొందేందుకు సంబంధిత అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల మహా లక్ష్మమ్మ బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసి వెంటనే తనకు భారత పౌరసత్వం ఇవ్వాలని అభ్యర్థించారు. తన చివరి రోజులు తాను పుట్టిన దేశంలోనే భారత పౌరురాలిగా గడపాలని ఉందంటూ వినతిపత్రం సమర్పించారు. 94 ఏళ్ల వయసులో మహా లక్ష్మమ్మ మాతృభూమిపై చూపించిన ప్రేమకు అందరూ ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం అధికారిక ప్రక్రియ పూర్తయ్యే వరకు మహా లక్ష్మమ్మ భారత పౌరసత్వ దరఖాస్తు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటన...

- జులై 1 న ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం....
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న భారత రాష్ట్రపతి.
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంత కలెక్టరేట్ జూన్ 29 ( అనంత సూర్య ) : జులై 1 న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు బెంగళూరు ఆర్.హాల్ విమానాశ్రయం నుంచి బయలుదేరి హెలికాప్టర్ ద్వారా జిల్లాలోని కేంద్ర విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి బయలుదేరి సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుని, 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఎపి కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అనంతరం విశ్వవిద్యాలయం హెలిప్యాడ్ నుండి 12 గం 10 ని లకు బయలుదేరి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీకి వెళతారని తెలిపారు.

## జులై 01వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన



అనంతపురం, జూన్ 29 :( అనంత సూర్య ) : జులై 01వ తేదీన గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారు అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ఈనెల 30వ తేదీన మంగళవారం సాయంత్రం 04:45 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి 05:45 గంటలకు పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ కు చేరుకుంటారు. ఆరోజు రాత్రి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ లో బస చేస్తారు. జులై 01వ తేదీన బుధవారం ఉదయం 08:50 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 10:20 గంటలకు అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం 10:30 గంటలకు గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి కి గవర్నర్ వారు స్వాగతం పలుకుతారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 12:20 గంటలకు గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి గవర్నర్ సాదర వీడ్కోలు పలుకుతారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సెంట్రల్ యూనివర్సిటీ హెలిప్యాడ్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 02:00 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ కు గవర్నర్ చేరుకుంటారు. తదనంతరం సాయంత్రం 04:30 గంటలకు ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ కు చేరుకుని 04:45 గంటలకు శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ నుంచి బయలుదేరి కృష్ణాజిల్లా గన్నవరం లోని విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు వెళతారని కలెక్టర్ ఆ

# కార్పొరేషన్ స్థలాల్లో ...హెచ్చరిక బోర్డులు నాటండి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంత కలెక్టరేట్, జూన్ 29: (అనంత సూర్య ) : నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గం శాసన సభ్యుడు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఎస్ఇ,డిఇ లతో పాటు పలువురు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా కార్పొరేషన్ పరిధిలోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటు భవిష్యత్ లో చేపట్టాల్సిన వాటిపై ఆరా తీశారు. పనులను వేగవంతం చేయాలని చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన



ఫిర్యాదులపై స్పందన వేగవంతం కావాలాన్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి కాలువల మరమ్మతులు చేపట్టాలన్నారు. వర్షాకాలం డ్రైనేజీల్లో నీటి ప్రవాహం ఇబ్బంది కలిగితే రోడ్లపైకి నీరు వస్తుందని అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. అంబేద్కర్ బ్రిడ్జి, జనశక్తి నగర్ కాలనీల్లో వర్షంతో ప్రజా జీవితం స్థంభిస్తోందని ముందుగా వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్పొరేషన్ విలువైన స్థలాల్లో ఆక్రమణలు జరుగకుండా, కబ్జాలకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నగరం లోపల, బయట, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఎక్కడ సంస్థ స్థలాలు ఉన్నా ఆయా ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వెంటనే వాటిని తొలగించాలని ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరపాలక కమిషనర్ ను ఆదేశించారు.

# ఘనంగా జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి వేడుకలు



అనంత అగ్రికల్చర్, జూన్ 29 :( అనంత సూర్య ) : అనంతపురం జిల్లా, బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలోని వ్యవసాయ పరిశోధన స్థానం (కా=కా)లో సోమవారం జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బుక్కరాయసముద్రం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దాసరి సునీత, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఽ హెడ్ డా.విజయశంకర్ బాబు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏరువాక పౌర్ణమి అనేది రైతు జీవితంలో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభానికి సంకేతంగా ఈ రోజున భూమాత, పశువులను పూజించి వ్యవసాయ పనులను ప్రారంభించడం ఆనవాయితీ అని వివరించారు. రైతులు ప్రకృతిని గౌరవిస్తూ శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అంతర పంటల విధానం అవలంబించాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో పెల్లెటైజేషన్ (పెల్లేటిజషన్ ) విధానంతో విత్తనాలు విత్తడం వల్ల మొక్కలు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధి మరియు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ నిధులు జమ చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. అనంతపురం జిల్లా తరచూ కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో గౌరవ ప్రధానమంత్రి ఆధ్వర్యంలో గ్రావీణణఖ్ పథకం క్రింద దేశంలోని ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అనంతపురం జిల్లాకు స్థానం కల్పించడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఎల్-నినో రైతులకు సంబంధించిన ప్రత్యేక సమాచార సంచికను విడుదల చేయడం జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ -- మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్ పథకం కింద రైతులకు గా=+-506 కంది మినీకిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఏరువాక పౌర్ణమి సంప్రదాయం ప్రకారం కాడి ఎద్దులకు పూజలు నిర్వహించి, ఎద్దుల ద్వారా విత్తనాలు విత్తే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనురాధ, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశన్న, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఓబులపతి, పొడరాల రవీంద్ర, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు, బహుళార్థ విస్తరణ అధికారులు, జిల్లా రైతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత...

## ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్



అనంత కలెక్టరేట్ జూన్ 29.( అనంత సూర్య ) : రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సహా ఎస్పీ జగదీష్ సంయుక్తంగా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి పటిష్ట భద్రతా చర్యలు పరిశీలించారు. జులై 1 న గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లా పర్యటనకు వస్తుండగా, బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ఎపి కేంద్ర విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్, రాష్ట్ర ఐ.ఎస్.డబ్ల్యు ఎస్పీ ఆరిఫ్, తదితరులు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లతోపాటు రాష్ట్రపతి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక, చుట్టూ ఉన్న ప్రాంతం, పార్కింగ్ స్థలాలవద్ద బందోబస్తు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా విశ్వవిద్యాలయంలో 5 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేస్తుండగా, హెలిప్యాడ్ ల చుట్టూ వాటరింగ్ చేయించాలని, బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రపతి కి స్వాగతం పలికేందుకు హెలిప్యాడ్ లో ఎవరెవరు ఉంటారనేది ముందస్తుగాతెలుసుకోవాలన్నారు. వేదిక ప్రాంతంలో రిసెప్షన్ అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. హెలిక్యాప్టర్ ట్రయల్ ల్యాండింగ్ చేయడం పై ఆరా తీశారు. రాష్ట్రపతి కాన్వాయ్ లో గవర్నర్ సహా రాష్ట్ర ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, తదితర వాహనాలు ఏవేవి ఉంటాయనేది జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎల్ 1, ఎల్ 2 పాసులు, సిబ్బందికి డ్యూటీ పాసులను సిద్ధం చేయాలన్నారు. మీడియా పాసులను సైతం సిద్ధం చేయాలని, స్నాతకోత్సవ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు వీక్షించే విధంగా లైవ్ లింక్ ఇవ్వాలన్నారు. హెలిప్యాడ్ లో వివిఐపీలు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని, అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్నాతకోత్సవ సభా వేదిక వద్ద ఏర్పాట్లను కేంద్రీయ విశ్వవిద్యాలయం (జఖూ్రా) ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ఎ.కోరి వివరించారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవాలని, అదనపు జనరేటర్ ను సిద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని, మొత్తం పవర్ యూనిట్ ను ఎక్కడ ఏర్పాటు చేస్తారనేది ముందుగా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. అంతేకాకుండా వేదిక వద్ద లైటింగ్, సౌండ్ సిస్టం ను తనిఖీ చేసుకోవాలన్నారు. మీడియాకు అవసరమైన సిటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ వారితో పోలీసులు సమన్వయం చేసుకొని నిముషనిముషానికి ఏమి చేయాలనేదానిపై ట్రయల్ రన్ చేయించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్రపతి పర్యటనను విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ క్రమంలోనే అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆయా శాఖల అధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405